GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
T MEDIA
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 7 సంచిక : 277 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ శనివారం 05.04.2025 పేజీలు : 3

## చెన్నైలో కార్ల్ మార్క్స్ విగ్రహం

- సిఎం స్టాలిన్ ప్రకటన
- హర్షం వ్యక్తం చేసిన సిపిఎం

**టి మీడియా, ఏప్రిల్ 4, సీతారాం ఏచూరి నగర్ (మదురై) :**

మిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నై మహానగరంలో మార్క్సిస్టు మహా మేధావి కారల్ మార్క్స్ విగ్రహం ఏర్పాటు కానుంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. తమిళనాడు శాసనసభలో ఈ విషయాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ స్వయంగా ప్రకటించారు. ప్రపంచ ప్రజలకు విముక్తి మార్గాన్ని చూపిన మార్క్స్ విగ్రహాన్ని తమిళనాడు రాజధాని నగరంలో ఏర్పాటు చేయనుండటం గర్వకారణమని ఆయన అన్నారు. స్టాలిన్ ప్రకటన పట్ల సిపిఎం తన సంతోషాన్ని, స్వాగతాన్ని వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం ఒక ప్రకటన విడుదల చేశారు.



## కంచ గచ్చిబౌలి
# భూముల వివాదం
# అప్రమత్తమైన ప్రభుత్వం







- డిప్యూటీ సీఎం భట్టితో సీఎస్ శాంతికుమారి
- ఎకోపార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన

**టీ మీడియా ,ఏప్రిల్ 4,హైదరాబాద్ బ్యూరో :**


కంచ గచ్చిబౌలి భూముల వివాదంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్ ,రెవెన్యూ ,జీహెచ్ఎంసీ ,అటవీ ,హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది.

**భట్టి విక్రమార్కతో సీఎస్ సమావేశం..**

కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. “కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం” అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. “హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా.. అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకనుగుణంగా తెలంగాణలోనూ అటవీ భూమి కోసం మార్చి 15న కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. అక్కడింకా అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ప్రారంభం కాకుండానే చెట్లను నరికివేయడంలో ఆంతర్యమేమిటి?” అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లోనే వందెకరాల్లో చెట్ల నరికివేత ఎంతో తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించారు. ఎవరు ఎంతటి స్థాయిలో ఉన్నా.. చట్టానికి అతీతులు కాదని వ్యాఖ్యానించారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు పిటిషన్ తయారు చేయాలని అమికస్ క్యూరీకి నిర్దేశించింది. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పెద్దఎత్తున నిరసన తెలుపుతున్నారని విద్యార్థుల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర నారాయణ్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలోనే, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కంచ గచ్చిబౌలిలో ఎటువంటి కార్యకలాపాలు చేపట్టకూడదని ధర్మాసనం ఆదేశించింది. “కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని సీఎస్ సందర్శించాలి. ఈనెల 16లోపు అఫిడవిట్ దాఖలు చేయాలి. అమికస్ క్యూరీ లేవనెత్తిన ఐదు ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. అటవీ భూమిగా భావిస్తున్న కంచ గచ్చిబౌలిలో చెట్లను తొలగించి అభివృద్ధి కార్యకలాపాలు అంత హడావుడిగా చేపట్టాల్సిన అవసరమేంటి?, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ మదింపు ధ్రువీకరణ నివేదిక తీసుకుందా?, చెట్ల నరికివేత కోసం అటవీ అధికారుల నుంచి అవసరమైన అనుమతులు పొందారా? స్థానిక చట్టాలను అమలు చేశారా!? మార్చి 15న అటవీ భూమి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో అటవీ, పర్యావరణ వ్యవహారాల్లో నిపుణులు కాని అధికారులను నియమించాల్సిన అవసరమేంటి? వారికి అడవుల గురించి ఉన్న అనుభవమేంటి?, అక్కడ నరికిన చెట్లతో, వచ్చిన కలపను ఏం చేస్తోంది? అనే ప్రశ్నలకు సమాధానాలతో కూడిన సమగ్ర నివేదిక సమర్పించాలి” అని సీఎసకు ఆదేశాలు జారీ చేసింది.

## హైదరాబాద్‌ను విస్తరిస్తే
# మరిన్ని పెట్టుబడులు

### ఉపాధి కూడా పెరుగుతుంది
### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




**టీ మీడియా ,ఏప్రిల్ 4,హైదరాబాద్ బ్యూరో :**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత పోరాటం చేసిందని, వారి ఆశలను నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 53 వేల మందికి ఉద్యోగ నియామకపత్రాలు ఇచ్చిందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పరిధిలోని 112 మంది భూ నిర్వాసితులకు ప్రభుత్వం టీఎస్ జెన్‌కోలో ఉద్యోగాలను కల్పించింది. వాటికి సంబంధించిన నియామక పత్రాలను మాదాపూర్?లోని సైబర్ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో అభ్యర్థులకు భట్టి విక్రమార్క అందజేశారు. భూమి కోల్పోయిన వారికి ఉద్యోగం : నల్గొండ జిల్లాలోని దామచర్ల మండలం వీర్లపాలెంకు చెందిన 112 మందికి జూనియర్ అసిస్టెంట్లు, ప్లాంట్ అటెండర్లు, ఆఫీస్ సబార్డినేట్లుగా ఉద్యోగాలను కల్పించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలిస్తామని గత ప్రభుత్వంలోని నేతలు చెప్పారని, భూ నిర్వాసితులు వృద్ధులైపోయారు కానీ, ఉద్యోగాలివ్వలేదని వ్యాఖ్యానించారు. ఇప్పుడు అలా జరగకుండా భూమి కోల్పోయిన వారికి వెంటనే ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత పోరాటం చేసింది. తెలంగాణ వచ్చి పదేళ్లు గడిచిన యువత ఆశలు నెరవేరలేదు. ఈ ప్రభుత్వం ఏడాది వ్యవధిలోనే 53 వేల మందికి నియామకపత్రాలు ఇచ్చింది. ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేనివారికి ఉపాధి కల్పించే కార్యక్రమం చేపట్టాం. రాజీవ్ యువవికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పించనున్నాం. రాజీవ్ యువవికాసం పథకానికి రూ.9వేల కోట్లు కేటాయించాం. ప్రైవేటు రంగంలోనూ యువతకు ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తున్నాం” -భట్టి విక్రమార్క, ఉపముఖ్యమంత్రి

**హైదరాబాద్‌ను విస్తరిస్తే మరిన్న పెట్టుబడులు**

ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేని వారికి ఉపాధి కల్పించే కార్యక్రమం చేపట్టామని, రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి కల్పించనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ పథకానికి రూ.9 వేల కోట్లు కేటాయించామన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు చేసుకున్నామని, రాజీవ్‌గాంధీ సూచన మేరకు హైటెక్ సిటీకి నేదురమల్లి జనార్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేశారని తెలిపారు. రాజీవ్ గాంధీ కృషితో నేడు ఐటీ రంగం ఎంతో మందికి ఉపాధి కల్పిస్తోందని, ఫ్యూచర్ సిటీలో మరిన్ని కంపెనీలు ఏర్పాటయ్యేలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌ను విస్తరిస్తే మరిన్ని పెట్టుబడులు రావడంతో పాటు ఉపాధి కూడా పెరుగుతుందని తెలిపారు.

# ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర



### 38 మార్కెట్ కమిటీలకు కొత్త ఛైర్మన్ల

**టి మీడియా, ఏప్రిల్ 4, అమరావతి :**

ఆంధ్రప్రదేశ్‌లో నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ జోరుగా సాగుతోంది. ఇటీవల 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించగా, లేటెస్టుగా మరో 38 మార్కెట్ కమిటీలకు నియామకాలను ప్రభుత్వం పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 38 మార్కెట్ కమిటీలకు కొత్త ఛైర్మన్లను నియమిస్తూ గెజిట్ విడుదల చేసింది ప్రభుత్వం. ఇందులో తెలుగుదేశం పార్టీకి చెందిన 31 మంది నేతలకు, జనసేనకు చెందిన ఆరుగురికి, బీజేపీ తరఫున ఒక్కరికి అవకాశమిచ్చారు. మరోవైపు మిగిలిన మార్కెట్ కమిటీలకు కూడా త్వరలోనే ఛైర్మన్లను ప్రకటించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల నియామకాలు పూర్తయ్యాయి. ఇందులో 37 చోట్ల టీడీపీకి చెందినవారికి, 8 చోట్ల జనసేన నేతలకు, 2 చోట్ల బీజేపీ నేతలకు పదవులు దక్కినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.
గతంలో 47 మార్కెట్ కమిటీలకు గాను మొత్తంగా సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేశారు. తాజా నియామకాలతో కలిపి ఇప్పటివరకు మొత్తం 85 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల నియామక ప్రక్రియ పూర్తయింది. మిగిలినవాటిపై కూడా ప్రభుత్వవర్గాల్లో చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. చాలా రోజులుగా ఈ జాబితా కోసం కూటమి లోని మూడు పార్టీల నేతలు వేచి చూస్తున్నారు. సుదీర్ఘ కసరత్తు తర్వాత జాబితాను ప్రకటించారు. అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి తుది ఎంపిక చేసినట్లు కూటమి నేతలు వెల్లడించారు. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను కూడా ప్రకటిస్తామని స్పష్టం చేశారు. నామినేటెడ్ పదవుల కోసం కేవలం టీడీపీ నుంచే భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మూడు పార్టీలకు ప్రాధాన్యత - సామాజిక, ప్రాంతీయ సమీకరణాలను లెక్కలోకి తీసుకుని తాజా జాబితాను ప్రకటించారు.

## కోల్‌కతా, అహ్మదాబాద్, చెన్నైల్లో
# హోరెత్తిన నిరసనలు

**టి మీడియా, ఏప్రిల్ 4,న్యూఢిల్లీ :**



పార్లమెంట్ ఆమోదించిన వివాదాస్పద వక్ఫ్ సవరణ బిల్లుని వ్యతిరేకిస్తూ నిరసనలు హోరెత్తాయి. కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్‌లలో శుక్రవారం ప్రార్థనలు ముగిసిన అనంతరం ముస్లింలు ఆందోళనలు చేపట్టారు. ఆందోళనలో భాగంగా పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో వేలాది ముస్లింలు జాతీయ జెండాను చేబూని రోడ్డెక్కారు. ‘వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్నాం’, ‘మేము వక్ఫ్ సరవణలను వ్యతిరేకిస్తున్నాం’ అనే ప్లకార్డులను ప్రదర్శించారు. ‘జాయింట్ ఫోరమ్ ఫర్ వక్ఫ్ ప్రొటెక్షన్’ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. అహ్మదాబాద్‌లో శాంతియుతంగా నిరసన చేపడుతున్న ముస్లింలపై పోలీసులు విరుచుకుపడ్డారు. రోడ్డుపై కూర్చున్న ముస్లింలను పోలీసులు అక్కడి నుండి బలవంతంగా తరుముతున్న దృశ్యాలు స్థానిక మీడియాలో వైరల్‌గా మారాయి. చెన్నైలోనూ ఉద్రిక్త పరిస్థితులు కనిపిస్తున్నాయి. నటుడు విజరు పార్టీ తమిళగ వెట్రి కజగం (టివికె) రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. చెన్నైతో పాటు ముఖ్య పట్టణాలైన కోయంబత్తూర్, తిరుచిరాపల్లిలో టివికె కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. ‘వక్ఫ్ బిల్లుని వ్యతిరేకించండి’, ‘ముస్లింల హక్కులను హరించవద్దు’ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ బిల్లు ప్రజాస్వామ్య వ్యతిరేకమని విజరు పేర్కొన్నారు. ఈ బిల్లును ఆమోదించడం భారతదేశ లౌకిక పునాదిపై దాడిగా అభివర్ణించారు.

## పార్లమెంట్ నిరవధిక వాయిదా

### వక్ఫ్ సహా 16బిల్లులకు ఆమోదం
### మణిపుర్ బడ్జెట్‌కు కూడా లోక్‌సభ ఆమోదముద్ర

**టీ మీడియా ,ఏప్రిల్ 4,ఢిల్లీ బ్యూరో :**

లోక్‌సభ నిరవధికంగా వాయిదాపడింది. దీంతో జనవరి 31న ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోనియా చేసిన వ్యాఖ్యలపై దుమారం తర్వాత వాయిదాపడిన లోక్‌సభ, తిరిగి 12గంటలకు సమావేశం కాగానే స్పీకర్

మిగతా 3లో..

## ట్రంప్‌నకు చైనా స్ట్రాంగ్ కౌంటర్

### అమెరికా ఉత్పత్తులపై 34% టారిఫ్స్ విధింపు

**టీ మీడియా ,ఏప్రిల్ 4,ఢిల్లీ బ్యూరో:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం తీవ్రమవుతోంది. అమెరికా నుంచి తమ దేశంలోకి దిగుమతయ్యే అన్ని వస్తువులపైనా 34 శాతం సుంకాలు విధిస్తామని చైనా ప్రకటించింది. ఈనెల 10 నుంచి నూతన టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని తెలిపింది.

మిగతా 3లో..

# విదేశీ పంటలను పండిస్తున్న గిరిజనులు

- అల్లూరి జిల్లాలో అదరగొడుతున్న రైతులు
- కాలానికి అనుగుణంగా మారుతున్న గిరిజనులు



**టీ మీడియా ,ఏప్రిల్ 4,అల్లూరి :**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన రైతులు ఉద్యాన పంటల సాగుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఒకప్పుడు కేవలం తిండి గింజలకోసమని వరి, రాగులు, జొన్నలు వంటి వ్యవసాయ పంటలను మాత్రమే గిరిజనులు పండించేవారు. ఇప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా వాణిజ్య సరళిలో పలురకాల సంప్రదాయేతర పంటలతోపాటు ఉద్యాన, విదేశీ పంటలను సైతం పండిస్తున్నారు. ఈ పంటల సాగు విస్తీర్ణం ఏటా పెరుగుతోంది. జిల్లాలోని పలు మండలాల్లో రైతులు భిన్నమైన పంటలను సాగు చేస్తున్నారు. ప్రధానంగా చింతపల్లి మండలంలో ఇటీవల కాలంలో స్ట్రాబెరీ, లిచీ, డ్రాగన్ ఫ్రూట్?, అవకాడో, ఫ్యాషన్‌ఫ్రూట్, వాటర్ యాపిల్ వంటి పలు రకాల విదేశీ ఫ్రూట్స్ పండిస్తున్నారు. ఇవి మన్యం వాతావరణానికి అనుకూలంగా ఉండటంతోపాటు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. పైగా వ్యవసాయ పంటలతో పోల్చితే ఇవి ఎక్కువ లాభాలు అందిస్తుండటంతో గిరిపుత్రులు వీటిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ఉద్యాన పంటల సాగును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయి. ఇందుకు ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు సైతం మంజూరు చేస్తున్నాయి. 2024-25 సంవత్సరానికి సంబంధించి చింతపల్లి క్లస్టరు పరిధిలోని చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు మండలాల్లో 4000 ఎకరాల్లో ఉద్యాన పంటల సాగుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. అనుకూలమైన వాతావరణం: వ్యవసాయ పంటలతో పోల్చిచూస్తే గిరిజన ప్రాంతాల్లో ఉద్యాన పంటలసాగుకు అనుకూల వాతావరణం ఉందని అధికారులు తెలుపుతున్నారు. దీంతోపాటు అధిక ఆదాయాన్నిచ్చే పంటలుగా వీటిని గుర్తించామని, గంజాయి సాగు నుంచి గిరిజనులను దూరంగా చేయడంతోపాటు ప్రత్యామ్నాయంగా అధిక ఆదాయాన్నిచ్చే పంటలు సూచిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యాన పంటల సాగుకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తున్నాయని అన్నారు. గిరిజన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### ఉద్యాన పంటలను ఎన్ని ఎకరాల్లో పండిస్తున్నారంటే

(భూ విస్తీర్ణం ఎకరాల్లో),కొయ్యూరులో: సిల్వర్ ఓక్ (780), జీడిమామిడి (370), కొబ్బరి (250),గూడెంకొత్తవీధిలో : అవకాడో (73), స్వీట్ ఆరెంజ్ (150), జీడిమామిడి (70),చింతపల్లిలో : అవకాడో (273), డ్రాగన్ ఫ్రూట్ (54), జాఫ్రా (12), సపోటా (84),సేంద్రియ వ్యవసాయం చేస్తున్న జీవిత ఖైదీలు - రోజుకు

- గంటల వ్యవధిలోనే నలుగురు బలి

**టి మీడియా, ఏప్రిల్ 4, పాలమూరు :**

ఉమ్మడి పాలమూరు జిల్లాలో అకాల వర్షాలు అతలాకుతలం చేశాయి. భీకరమైన గాలివానకు తోడు పిడుగులు భీభత్సం సృష్టించాయి. గంటల వ్యవధిలోనే నలుగురు ప్రాణాలు కోల్పోవడంతో తీవ్ర విషాదం నెలకొంది. అకాల వర్షాలు నాలుగు కుటుంబాల్లో పెను విషాదాన్ని మిగిల్చాయి. నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం కోడోనిపల్లి గ్రామంలో ఇద్దరు, జోగులాంబ గద్వాల్ జిల్లాలో మరో ఇద్దరు పిడుగుల పాటుకు మృత్యువాత పడ్డారు. వీరంతా వ్యవసాయ, అనుబంధ పనుల్లో ఉండగానే అకాల వర్షానికి వచ్చిన పిడుగులకు బలయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం కోడోనిపల్లి గ్రామానికి చెందిన గాజుల వీరమ్మ(55), సుంకరి సైదమ్మ(40), సుంకరి లక్ష్మమ్మ వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. వీరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వేరుశెనగ పొలంలో పనులు చేస్తుండగా సాయంత్రం అకాల వర్షం కురిసింది. వర్షానికి తోడు బలమైన గాలులు వీచాయి. జడివానతో పాటు పిడుగులు పడడంతో సుంకరి సైదమ్మ, గాజుల వీరమ్మ అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో మహిల సుంకరి లక్ష్మమ్మకు తీవ్ర గాయలు కావడంతో స్థానికులు అచ్చంపేట ప్రభుత్వ అస్పత్రికి తరలించి చికిత్స అందించారు. గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు మృతిచెందడంతో కోడోనిపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. జోగులాంబ గద్వాల్ జిల్లాలో అకాల వర్షాలు బీభత్సం సృష్టించాయి. జిల్లాలో పలు చోట్ల పిడుగుపాటుకు ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మానవపాడు మండలం చంద్రశేఖర్ నగర్ గ్రామానికి చెందిన బోయ



చిన్న వెంకటేశ్వర్లు(41) మధ్యాహ్నం తర్వాత తన వ్యవసాయ బావి వద్ద పనుల కోసం వెళ్లాడు. పొలం వద్ద గేదెలను మేపుతుండగా అకాల వర్షానికి పిడుగుపడి అక్కడిక్కడే మృతి చెందాడు. వడ్డేపల్లి మండలం బుడమర్సు గ్రామంలో మరో యువ రైతు పిడుగుపాటుకు మృత్యువాత చెందాడు. సాయంత్రం గేదెలను మేపడానికి వ్యవసాయ పొలం వద్దకు వెళ్లగా పిడుగుపడి అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఇక ఇదే జిల్లాలో గట్టు మండలంలో ఓ రైతుకు చెందిన పశువుల పాకపై పిడుగు పడడంతో రెండు ఎద్దులు మరణించాయి. పిడుగులతో ప్రాణనష్టమే కాకుండా అకాల వర్షాలకు చేతికి వచ్చిన మామిడి, సపోటా తోటలు దెబ్బతిన్నాయి. బలమైన గాలులకు గద్వాల్, ఇటిక్యాల, మానవపాడు మండలాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ అకాల కష్టానికి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం



**టీ మీడియా,ఏప్రిల్ 05, గోదావరిఖని :**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు సంఘటన స్థలం లోనే ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్,లో శుక్రవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది.

రామగుండం ప్రాంతానికి చెందిన అహ్మద్,ఎండీ గౌస్,కారులో హైదరాబాద్ వెళ్లి తిరిగి గోదావరిఖనికి వస్తున్న క్రమంలో సుల్తానా బాద్ మండల కేంద్రంలోని శివారులో ఆగి ఉన్న లారీ వెనుక భాగంలో కారు అదుపుతప్పి అతి వేగంతో ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో అహ్మద్‌తో పాటు గౌస్ కూడా స్పాట్ లోనే ప్రాణాలు కోల్పోయారు. స్థానికుల సమా చారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం సుల్తానాబాద్ ప్రభుత్వా సుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఇందిరమ్మ ఇళ్లకు దక్కని ఉచిత ఇసుక!

- సొమ్ము చేసుకుంటున్న దందాదారులు

**టీ మీడియా, ఏప్రిల్ 4, ఆదిలాబాద్:**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇప్పుడు ఇసుక కొరత పెద్ద సమస్యగా మారింది. ఇప్పటికే ప్రభుత్వం లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని ప్రకటించింది. ముఖ్యంగా ఆదిలాబాద్? జిల్లాలో అధికారికంగా ఎక్కడా ఇసుక రీచ్?లు లేకపోవడంతో ప్రయోజనం కలగడం లేదు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు తప్పనిసరిగా ఇసుక దందా చేస్తున్న వ్యక్తులనే ఆశ్రయించాల్సి వస్తోంది. ఇదే అదునుగా భావించి వారు ఇష్టారాజ్యంగా ధరలు పెంచుకుంటూ ఇసుకను విక్రయిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఇసుక బజార్లను ఏర్పాటు చేస్తే తప్ప నిర్మాణదారులకు లబ్ధి చేకూరే అవకాశం లేదు.



### 17 మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

ఆదిలాబాద్? జిల్లాలో 17 మండలాల్లో ఎంపిక చేసిన 17 గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం అయింది. ఆయా గ్రామాల్లో అర్హులైన 2,156 లబ్ధిదారులను ఎంపిక చేశారు. చేతిలో డబ్బులు ఉన్నవారు నిర్మాణ పనులు ప్రారంభించగా, చాలా మంది లబ్ధిదారుల దగ్గర డబ్బులు లేక నిర్మాణ పనులను ప్రారంభించలేదు. ప్రభుత్వం పనులను బట్టి దశలవారీగా డబ్బులను లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేస్తోంది.

### జిల్లాలో ఎక్కడా ఇసుక రీచ్‌లు లేవు

ఆదిలాబాద్? జిల్లా వ్యాప్తంగా 685 ఇళ్లకు ముగ్గు పోయగా, 13 ఇళ్లు బేస్?మెంట్? స్థాయికి చేరుకున్నాయి. నిర్మాణ పనులకు ఉచిత ఇసుక కావాలంటే లబ్ధిదారులు మండల తహసీల్దార్?ను సంప్రదిస్తే ఒక కూపన్?ను ఇస్తున్నారు. అందులో లబ్ధిదారు పేరు, చిరునామా, ట్రాక్టర్? నెంబరు రాసి ఇస్తున్నారు. ప్రభుత్వం ఎనిమిది ట్రాక్టర్? లోడుల ఇసుకను ఉచితంగా వారికి అందిస్తోంది. రవాణా ఛార్జీలను లబ్ధిదారులే చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పుడు జిల్లాలో ఎక్కడా ఇసుక రీచ్?లు లేవు. పైగా ఈ విధానంపై లబ్ధిదారులకు అవగాహన లేదు. ప్రస్తుతం లబ్ధిదారులు గత్యంతరం లేక ఇసుక దందా దారులను ఆశ్రయిస్తున్నారు.

### ధరలు పెంచి విక్రయాలు చే

ఆదిలాబాద్? జిల్లాలో పెన్?గంగ, ఇతర వాగులు నుంచి అక్రమార్కులు ఇసుక తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. సమీప వాగుల్లో నుంచి ఇసుక తెస్తే ట్రాక్టర్? ట్రిప్పునకు రూ.3000 పైగా వసూలు చేస్తున్నారు. అదే పెన్?గంగ నుంచి తీసుకొస్తే దూరాన్ని చూసి వసూలు చేస్తున్నారు. ఆదిలాబాద్? అయితే రూ.5 వేలు, పట్టణం చుట్టు పక్కల గ్రామాలు అయితే రూ.6000 పైగా వసూలు చేస్తున్నారు. గతంలో గ్రామాభివృద్ధి కమిటీ పేరిట అనధికారికంగా వేలంవేసి ఇసుక విక్రయాలు జరిపేవారు. కొత్తగా విధుల్లోకి వచ్చిన ఎస్పీ అఖిల్? మహాజన్? ఇసుక వేలం వేస్తున్న వీడీసీలకు ఆ అధికారం లేదంటూ ఇటీవల కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో వీడీసీలు ఇసుక దందా చేసే వారి నుంచి అనధి కారికంగా వసూలు చేస్తే రాయల్టీని నిలిపివేశారు. ఇసుక అక్రమార్కులు ధరలు తగ్గించకపోగా పేదల అవసరాన్ని ఆసరాగా చేసుకుని రెట్టింపు ధరలకు విక్రయాలు



## కాంగ్రెస్ కార్యాలయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మంత్రి జూపల్లి

**టీ మీడియా, ఏప్రిల్ 4, వనపర్తి బ్యూరో :**

వనపర్తి పట్టణం రాజపేట శివారులోని 73/2 సర్వే నెంబర్ లో గల ఎకరం స్థలంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు , దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డితో కలిసి వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి స్థల పరిశీలన చేశారు. ఈ స్థలాన్ని పరిశీలించిన మంత్రి జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి స్థలం చాలా అనుకూలంగా ఉందని వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కి సూచించారు. ఈ పార్టీ కార్యాలయం నిర్మాణంతో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు ఎంతగానో అణువుగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్‌నకు చైనా స్ట్రాంగ్ కౌంటర్

## అమెరికా ఉత్పత్తులపై 34% టారిఫ్స్ విధింపు

**టీ మీడియా ,ఏప్రిల్ 4,ఢిల్లీ బ్యూరో:**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం తీవ్రమవుతోంది. అమెరికా నుంచి తమ దేశంలోకి దిగుమతయ్యే అన్ని వస్తువులపైనా 34 శాతం సుంకాలు విధిస్తామని చైనా ప్రకటించింది. ఈనెల 10 నుంచి నూతన టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని తెలిపింది. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో వినియోగించే ఏడు కీలక ఖనిజాల దిగుమతులపైనా చైనా వాణిజ్య శాఖ నియంత్రణలు విధించింది. అటు అమెరికా విధించిన ప్రతీకార సుంకాలపై ప్రపంచ వాణిజ్య సంస్థలో చైనా ప్రభుత్వం వ్యాజ్యం దాఖలు చేసింది. చైనా నుంచి అమెరికాలోకి దిగుమతయ్యే వస్తువులపై ట్రంప్ 34 శాతం సుంకాలు విధించడంతో తాజాగా డ్రాగన్ అదే స్థాయిలో సుంకాలను వడ్డించింది.

**చైనా-అమెరికా మిలిటరీ చర్చలు**

ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక, మొదటిసారి చైనా-అమెరికా మధ్య మిలిటరీ చర్చలు జరిగాయి. చైనాలోని షాంఘై నగరం వేదికగా ఈ ఇరుదేశాలు సైనిక భద్రతపై చర్చలు జరిపాయి. ఈ విషయాన్ని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీ సహా, అమెరికా సైనిక ప్రధాన కార్యాలయమైన పెంటగాన్ కూడా దీనిని ధ్రువీకరించాయి. ఇవి వర్కింగ్ లెవల్‌లో జరిగిన చర్చలుగా పెంటగాన్ పేర్కొంది. ఈ చర్చలకు అమెరికా ఇండో-పసిఫిక్ కమాండ్, కోస్ట్‌గార్డ్ నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

**ట్రేడ్ వార్ జరుగుతున్నా**

అమెరికా-చైనా మధ్య సెమీకండక్టర్, పెట్టుబడులు, టారిఫ్‌లపై తీవ్ర స్థాయిలో విభేదాలున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మిలిటరీ అధికారులు భేటీ కావడం గమనార్హం. ఓ వైపు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తొలిసారి ఆసియా పర్యటనకు వెళ్లి, ఇండో-పసిఫిక్‌లో చైనా బలపడకుండా మిత్ర దేశాలతో చర్చలు జరిపారు. అదే సమయంలో చైనా ఈ సమావేశం నిర్వహించడం విశేషం. ట్రంప్ వాణిజ్య యుద్ధం మొదలుపెట్టిన నేపథ్యంలో హెగ్సే పర్యటన ఆసియాలో అమెరికా సైనిక మోహరింపులకు సంకేతంగా నిలిచింది. తైవాన్ జలసంధి సహా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో దూకుడును కట్టడి చేయడానికి అమెరికా సిద్ధంగా ఉందని జపాన్ పర్యటనలో ఆయన పేర్కొన్నారు. ఇటీవల చైనా నౌకాదళం ఇండో-పసిఫిక్‌లో యుద్ధ విన్యాసాలు నిర్వహించింది. అలాగే ఫిబ్రవరిలో ఆస్ట్రేలియా తీరం సమీపంలోని అంతర్జాతీయ జలాల్లో లైవ్ ఫైర్ డ్రిల్స్ చేపట్టింది. ఈ చర్యలతో ఇండో-పసిఫిక్ రక్షణపై ట్రంప్ కార్యవర్గం ఏ మేరకు కట్టుబడి ఉందో పరీక్షించినట్లైంది. ఇక రెండ్రోజుల క్రితమే తైవాన్ జలసంధిలో చైనా యుద్ధ విన్యాసాలను ముగించింది.



## గ్రూప్ 1 నియామకాలకు తొలగిన అడ్డంకి

- పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు

**టీ మీడియా ,ఏప్రిల్ 4, ,హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్?ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీవో 29 చెల్లుబాటును సవాల్? చేస్తూ గ్రూప్?-1 అభ్యర్థులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్?ను కొట్టి వేసింది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం జీవో 29ని జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్?-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్?ను దాఖలు చేశారు. తాజాగా పిటిషన్? కొట్టివేతతో గ్రూప్?-1 నియామ కాలకు అడ్డంకి తొలగినట్లు అయింది. ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్? -1 జనరల్? ర్యాంకింగ్? జాబితాను విడుదల చేసింది. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ల పరిశీలన చేయనుంది. గ్రూప్?-1 జీఆర్?ఎల్? జాబితా విడుదల : మార్చి 30న విడుదల చేసిన గ్రూప్?-1 జీఆర్?ఎల్? జాబితాను తెలంగాణ పబ్లిక్? సర్వీస్? కమిషన్? విడుదల చేసింది. గ్రూప్?-1 పరీక్ష రాసిన అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్?సైట్?లో తమ ర్యాంకులను చూసుకోవచ్చు. మార్చి 10న గ్రూప్?-1 ప్రొవిజినల్? మార్కులు విడుదల చేసిన విషయం తెలిసిందే. గతేడాది అక్టోబరులో ఈ గ్రూప్? పరీక్షల జరిగిన విషయం విధితమే. గ్రూప్?-1 మెయిన్స్? పరీక్షలో మహిళలు టాప్? 10లో ఆరుగురు ఉన్నారు. 550 మార్కులతో తొలి స్థానంతో పాటు మొదటి పది ర్యాంకులు సాధించారు. మొత్తం 563 గ్రూప్?-1 పోస్టుల భర్తీకి గతేడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు పరీక్షలు జరగ్గా, అర్హత సాధించిన 12,622 మంది ర్యాంకులను టీజీపీఎస్సీ మార్చి 30న విడుదల చేసింది .

### గ్రూప్-1 పేపర్ల రీవాల్యుయేషన్ కేసు

మార్చి 24న గ్రూప్?-1 పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్? జరిపించాలని గ్రూప్?-1 అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్? వేసిన సంగతి తెలిసిందే. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన విషయంపై నాలుగు వారాల్లో కౌంటర్? దాఖలు చేయాలని టీజీపీఎస్సీని ధర్మాసనం ఆదేశించింది. విచారణను నాలుగు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది. 18 సబ్జెక్టులు ఉంటే 12 సబ్జెక్టుల నిపుణులతో దిద్దింపు : 18 రకాల సబ్జెక్టులు ఉంటే 12 సబ్జెక్టుల నిపుణులతోనే పేపర్లను దిద్దించారని, 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని అభ్యర్థులు తెలిపారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో ఇంగ్లీష్?, తెలుగు మీడియం పేపర్లు మూల్యాంకనం చేయించారని పేర్కొన్నారు. అలా చేయడం వల్ల మూల్యాంకనంలో నాణ్యత లోపించిందని, ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని వాపోయారు.


మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook




# పార్లమెంట్ నిరవధిక వాయిదా

## వక్ఫ్ సహా 16బిల్లులకు ఆమోదం

## మణిపుర్ బడ్జెట్‌కు కూడా లోక్‌సభ ఆమోదముద్ర

**టీ మీడియా ,ఏప్రిల్ 4,ఢిల్లీ బ్యూరో :**

లోక్‌సభ నిరవధికంగా వాయిదాపడింది. దీంతో జనవరి 31న ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోనియా చేసిన వ్యాఖ్యలపై దుమారం తర్వాత వాయిదాపడిన లోక్‌సభ, తిరిగి 12గంటలకు సమావేశం కాగానే స్పీకర్ ఓం బిర్లా సభను నిరవధికంగా వాయిదా వేసినట్లు ప్రకటించారు. ఈ సమావేశాల్లో 16బిల్లులు ఆమోదం పొందటంతోపాటు సభ 118శాతం పనిచేసినట్లు తెలిపారు. ఆర్థిక బిల్లు సహా వివిధ మంత్రిత్వ శాఖల గ్రాంట్ల డిమాండ్లకు లోక్‌సభ ఆమోదంతో బడ్జెట్ ప్రక్రియ పూర్తయింది. రాష్ట్రపతి పాలనలో ఉన్న మణిపుర్ బడ్జెట్‌కు కూడా లోక్‌సభ ఆమోదముద్ర వేసింది. అధికార ప్రతిపక్షాల బలప్రదర్శనకు కారణమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభ ఆమోదం తెలిపింది.

### రాజ్యసభలో 119శాతం ఉత్పాదకత

లోక్‌సభ వాయిదా పడిన కొద్దిసేపటికే రాజ్యసభను కూడా నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు. వక్ఫ్ (సవరణ) బిల్లుతోపాటు పలు కీలక అంశాలపై చర్చించినట్లు ఆయన వెల్లడించారు. సభ ఉత్పాదకత 119 శాతంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ 3న (గురువారం) ఉదయం 11 గంటల నుంచి వేకువజామున 4.02 వరకు సభను నిర్వహించామని, రాజ్యసభ చరిత్రలోనే ఇంత సుదీర్ఘ సమయం సభ నడవడం ఇదే తొలిసారి అని ఆయన వివరించారు. ఇది దేశ ప్రజలకు గొప్ప సందేశాన్ని పంచుతుందన్న ఆయన, పార్లమెంట్‌పై ప్రజలకు నమ్మకాన్ని పెంచుతుందని అన్నారు.

### సోనియా క్షమాపణ చెప్పాలని డిమాండ్

అంతకుముందు అమెరికా ప్రతీకార సుంకాలు, సోనియా వ్యాఖ్యల అంశాలపై పార్లమెంటు దద్దరిల్లింది. లోక్‌సభలో అధికార ప్రతిపక్షాలు పోటాపోటీగా నినాదాలు చేసుకున్నాయి. ఈ ఉదయం 11గంటలకు సభ ప్రారంభం కాగానే సోనియా గాంధీ క్షమాపణ చెప్పాలని అధికార పార్టీ సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ భేటీలో ప్రసంగించిన సోనియా, వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగంపై దాడిగా పేర్కొన్నారు. సమాజాన్ని శాశ్వతంగా విభజించాలనే వ్యూహంతో బీజేపీ పనిచేస్తోందని ఆరోపించారు. అధికారపక్ష సభ్యుల ఆందోళనకు పోటీగా ప్రతిపక్షాలు నిరసనకు దిగాయి. అమెరికా ప్రతీకార సుంకాలపై చర్చ జరపాలని డిమాండ్ చేశాయి. స్పీకర్ ఓంబిర్లా ప్రశ్నోత్తరాలు కొనసాగించేందుకు ప్రయత్నించటంతో విపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. ఇరుపక్షాల పోటాపోటీ ఆందోళనలు, నినాదాలతో లోక్‌సభలో గందరగోళం నెలకొంది.ద



## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

**టీ మీడియా, ఏప్రిల్ 4, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలో పాన్గల్ రోడ్డు 22వ వార్డు గణేష్ నగర్ లో నిన్న మరణించిన నక్క శాంతమ్మ కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చిన 22 వార్డు నాయకుడు మెకానిక్ శ్రీను . ఇట్టి కార్యక్రమంలో స్వామి, వాజీద్, సాయిబాబా, చీరంజివి, శ్రీను, భరత్, శ్రీధర్ తదితరులు వున్నారు.